# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి పెన్ పవర్ మార్చ్1 :** కావలి పట్టణ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణంలోని వడ్డీ పాలెం కనకదుర్గమ్మ ఆలయం వద్ద 30, 32 వార్డులో షార్ట్ సర్క్యూట్తో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురి ఆ గృహం పూర్తిగా కాలిపోయింది ఆ కుటుంబం ఈ ప్రమాదం జరగడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా ఉంటానని అంతేకాకుండా కావలి నియోజకవర్గం లోని ఏ కుటుంబానికి ఆపద వచ్చిన నేను తోడుంటానని చెప్పి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలు నగదును అందించారు. అంతేకాకుండా వైసీపీ జిల్లా అధ్యక్షులు కనుమర్లపూడి నారాయణ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి సహాయంగా పదివేల రూపాయలు శనివారం వారి గృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయాన్ని అందించారు. కావలి పట్టణంలో రాజకీయ నాయకులు మాటలు చెప్పేవారే కానీ ఎవరు సహాయం చేయరు. మాజీ ఎమ్మెల్యే చేసిన ఆర్థిక సహాయానికి 30,32 వార్డు ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్ పవర్

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# కేజీఎన్-2 షాదీ దమ్ బిర్యాని దుకాణాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే



కావలి పెన్ పవర్ మార్చ్1 : కేజీఎన్-2 షాదీ దమ్ బిర్యాని దుకాణాన్ని శనివారం శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గరిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని దుకాణ యజమానులు భారీగా బాణసంచ కాల్చి, శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛంలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావలి పట్టణంలో ని ప్రజలకు రుచికరమైన బిర్యానీని ఇవ్వాలనే ఉద్దేశంతోటి కేజీఎన్-2 బిర్యాని దుకాణాన్ని ఏర్పాటు చేయడం భోజన ప్రియులకు శుభకార్యామన్నారు. వీరి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలి




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 1 :** వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసే విషయంలో రాజకీయ పార్టీల నాయకులు జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంకు సరిపడా నిధులు కేటాయించకపోవడంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల తరువాయి 4లో..

# అందుబాటులో లేని పశు వైద్యశాల డాక్టర్








మృత్యువాత పడుతున్న మూగజీవాలు

**కావలి పెన్ పవర్ మార్చ్ 1 :** వ్యవసాయానికి గిట్టుబాటు కానీ రైతులు దానికి అనుగుణంగా అనుబంధ రంగమైన పాడి పరిశ్రమను నమ్ముకొని పశు పోషకులు జీవిస్తున్నారు. కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయపాలెం గ్రామంలో ప్రభుత్వ పశు వైద్యశాల ఉంది. సర్వాయపాలెం, అనేమడుగు పంచాయతీ, ఈ రెండు పంచాయతీల పరిధిలోని అనేక గ్రామాల పశు పోషకులు ఈ పశు వైద్యశాలను ఆశ్రయిస్తుంటారు. పూర్తి వివరాల్లోకి వెళితే సర్వాయపాలెం పశువైద్యశాల వైద్యులు వారి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు డుమ్మా కొడుతున్నారు. మొక్కుబడిగా విధులకు హాజరవుతున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు ఉదాహరణ శనివారం ఆసుపత్రి తలుపులు బార్లాగ తెరిచి ఉన్నాయి అందులో వైద్యుడు గాని, సిబ్బంది గాని, ఎవరూ లేరు. ఎంతో ఖరీదైన వస్తువులు మెడిసిన్ వైద్యశాలలో ఉన్నాయి. వైద్యశాల ఆవరణం మొత్తం అస్తవ్యస్తంగా దర్శనమిస్తుంది.

వాస్తవంగా ఆసుపత్రి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు తిరిగి రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పని చేయాల్సి ఉంది. ఈ ఆస్పత్రిలో ఒక డాక్టర్, ఆఫీస్ సబర్డినేటర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, ఇక్కడి పనిచేస్తుంటారు. పశు వైద్యుడు ఉదయం 10 గంటల సమయంలో వచ్చి ఓ గంట పాటు ఉండి వెళ్తారని పశు పోషకులు చెబుతున్నారు.

ఆ గ్రామంలోనే ఉన్న మహిళా కాంపౌండర్ అన్నీ తానై వ్యవహరిస్తు పశువులకు వైద్యం అందించాలన్నా జబ్బు వచ్చిన పశువులను, గొర్రెలను, ఆమె ఇంటికి తీసుకెళ్లాల్సిందే అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరోపక్క ఆ గ్రామంలో సరైన పశు వైద్య సౌకర్యాలు అందక పోవడంతో వ్యాధులతో గొర్రెలు పశువుల దూడలు మృత్యు పరంపర సాగుతున్నా పట్టించుకునే నాథుడేలేరు అని పశు పోషకులు ఆరోపిస్తు న్నారు. సమస్యతో వచ్చే రైతులకు మొక్కుబడిగా మందులు ఇస్తూ సరిపెడుతున్నారు అని ఇవి పనిచేయక వేల రూపాయలు చెల్లించి కావలిలోని ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నామని అంటున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పశు వైద్యశాల డాక్టర్పై చర్యలు తీసుకోవాలని గ్రామంలోని పశు పోషకులు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## గౌరవరంలో సీ.ఎం.ఆర్ ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**కావలి పెన్ పవర్ మార్చ్ 1 :** ప్రతీ మనిషికి పట్టెడన్నం పెట్టిననాడే దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని అలాంటి రైతులను నట్టేట ముంచింది వైసిపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ని అధికారులు, గ్రామ టీడీపీ నాయకులు, రైతులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అధికారులు, రైతులు, గ్రామస్తులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు సరియైన గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. టిడిపి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతీ మనిషికి పట్టెడన్నం పెట్టిననాడే దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,రైతులు దేశానికి, రాష్ట్రానికి వెన్నుముక లాంటివారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలన్నారు. కావలి నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేస్తామని..రైతు నుండి రైస్ మిల్లర్ దాకా అందరికీ అందుబాటులో ఉంటామని మనీ స్కీం లాగా కాకినాడ మచిలీపట్నం మిల్లర్లు వద్దు తోలించుకుని నగదు ఎగ్గొడుతున్నారు. ఎవరైనా రైతులను మోసం చేస్తే సహించేది లేదన్నారు. రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్మకాలు చేయాలన్నారు. రైస్ మిల్లర్ దగ్గర సరైన పత్రం తీసుకుంటేనే ధాన్యం ప్రభుత్వానికి చేరినట్టు అన్నారు. అమ్మకాలు చేసిన రైతులకు వారం రోజుల్లో నగదు మీ ఎకౌంటుకు రావాలంటే ధ్రువీకరణ పత్రం తప్పనిసరి ఉండాలన్నారు. రైతు దేశానికి వెన్నెముక కావలి నియోజక వర్గంలో రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటానని రైతులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కావలి టీడీపీ కార్యాలయంలో రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ అవసరం వచ్చిన ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. కావలి మండలంలో... ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం-1, చెంచుగానిపాలెం, గౌరవరం, తాళ్లపాలెం, తుమ్మలపెంట-1,2, చెన్నాయపాలెం, పెదపుత్తేడుపాలెం, అనేమడుగు, సర్వాయపాలెం, రుద్రకోట, చలంచర్ల, కొత్తపల్లి, సిరిపురం. అలాగే అల్లూరు మండలంలో అల్లూరు-1, అల్లూరు-2, బీరంగుంట, నార్తుమోపూరు, సింగపేట, అల్లూరు-3,4, గోగులపల్లి, గ్రద్దగుంట, ఇస్కపల్లి-1,2 ఇందుపూరు, పురిణి,,బోగోలు మండలంలో బోగోలు-1, కడనూతల, జువ్వలదిన్నె, జెపి గూడూరు, ఎనుగులబావి, నాగులవరం, ముంగమూరు, కోవూరుపల్లి, బోగోలు-4, బిట్రగుంట, తాళ్లూరు,దగదర్తి మండలంలో... బోడగుడిపాడు, చెన్నూరు, దగదర్తి, ధర్మవరం (మనుబోలుపాడు), దామవరం (కేకే గుంట), దుండిగం, కాట్రాయపాడు, వెలుపోడు, ఉలవపాళ్ల, శ్రీరామపురం (పెద్దపుత్తేడు), తడకలూరు, తురిమెర్ల. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ప్రతినెలా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, వ్యవసాయ అధికారులు సిహెచ్ నాగరాజు, ఏ లలిత, గ్రామ టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## కావలి ఏరియా వైద్యశాలకు రేడియాలజిస్టులు, సిబ్బంది కావలెను..

# పేరుకు మాత్రమే 100 పడకల వైద్యశాల అందులో సిబ్బంది కరువాయే..!

## ఇది కావలి ఏరియా వైద్యశాల పరిస్థితి




**కావలి పెన్ పవర్ మార్చ్ 1 :** అన్నీ ఉండి అల్లుడు నోట్లో శని... అన్న సామెతగా కావలి ఏరియా వైద్యశాల... కావలి ఏరియా వైద్యశాల పేరుకు మాత్రమే 100 పడకల వైద్యశాలగా ఉంది కానీ అందులో కావలసినంత సిబ్బంది కరువయ్యాఇ అనడంలో నిజం లేదు ఇక్కడ రేడియాలజిస్ట్ గా సేవలందించాల్సిన సిబ్బంది ఈ వైద్యశాలకు నలుగురు సిబ్బంది ఉండవలసి ఉండగా ప్రస్తుతం ఒక రేడియాలజిస్ట్ మాత్రమే పని చేయుచున్నారు. అది కూడా సాయంకాలం నాలుగు దాటితే సిబ్బంది కరువవుతారు. కావలి చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ యాక్సిడెంట్ జరిగిన ప్రమాదంలో గాయపడ్డ ట్రంకు రోడ్డుకి నేషనల్ హైవే కి అతి సమీపంలో ఉండేది ఈ ఏరియా వైద్యశాల మాత్రమే. ప్రతి నిత్యము సుమారు 400 నుండి 500 మంది వరకు పలు విధమైన వ్యాధులు చూపించుకొనుటకు వస్తుంటారు. అయితే ఇక్కడ సరైన ఎక్విప్మెంట్ ఉన్నప్పటికీ అక్కడ పనిచేయుచున్న అన్ని విభాగాల సిబ్బంది ఉండవలసిన సామర్థ్యం లో లేకపోవడం వల్ల వచ్చిన రోగులకు సకాలంలో వైద్యం అందించలేక పోతున్నారు. ప్రభుత్వ వైద్యశాల అంటేనే పేద రోగులకు నిరంతరము సేవలందించాల్సిన బాధ్యత ఈ వైద్యశాలలో వైద్యులకు ఉంది. అయితే రోగులకు అత్యవసర చికిత్స కొరకు వచ్చిన వారికి సకాలంలో ఇక్కడ వైద్యం అందడం లేదని చెప్పాలి, ఎందుకంటే ప్రస్తుతం ఉన్న సిబ్బంది చాలా తక్కువ తక్కువ సిబ్బందితోనే వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు.. అలాగే 24 గంటలు రోగులకు సేవలు అందించాలి అంటే తగిన సిబ్బంది నియమించేందుకు ప్రభుత్వం వారు చొరవ తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు కోరుతున్నాయి. ప్రజలకు అతి ముఖ్యమైనది విద్య వైద్యం రాష్ట్రంలో విద్య వైద్యం అనేది తప్పనిసరి అయింది. ప్రతి ఒక్కరు కూడా నిరంతరము ఈ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఎంతోమంది నిరుపేదలు వస్తుంటారని వారికి నిరంతరము అత్యవసర చికిత్సలు చేయాలంటే తగిన సిబ్బంది కావాలని కాబట్టి నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం,రాజకీయ నాయకులు, ఉన్నత అధికారులు చొరవ తీసుకొని ఈ వైద్యశాలకు కావాల్సిన సిబ్బంది సమకూరిస్తే ఇంకా ఎక్కువ మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని, వైద్యశాల సిబ్బంది కూడా తమ మనోభావన వ్యక్తపరిచారు. వచ్చిన రోగులకు సరైన వైద్యం అందించాలంటే, 24 గంటలు వైద్య సేవలు అత్యవసర చికిత్సలు చేయాలంటే సిబ్బంది తప్పనిసరిగా కావాలని ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

# పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాలేపాటి భాను





**కావలి పెన్ పవర్ మార్చ్1 :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో దుండిగం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువనేత మాలేపాటి భాను ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాలేపాటి భాను తన సొంత నిధులతో పాఠశాల ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి చేసిన వేదిక ను ప్రారంభోత్సవం చేశారు. వార్షికోత్సవం సందర్భంగా భాను మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి పౌరులు విద్యలు రాణించిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వారు తెలిపారు. విద్య అనేది ప్రతి కుటుంబానికి ఒక వెలుగని,ధనము, ఆస్తి లేకపోయినప్పటికీ విద్య ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చుని వారికి విద్యలో ఉండే విశిష్టతను వివరించారు. అనంతరం జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాలేపాటి భానును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కంచర్ల కృష్ణ, వడ్డే భాస్కర్ నాయుడు, కాండ్ర కోటయ్య, కోనంకి శివయ్య, నేలపాటి బాలయ్య నాయుడు, మాలకొండయ్య, మధుసూదన్, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాలయ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లినగరం హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు

# పరీక్షా సామాగ్రి పంపిణీ



**కొమరోలు పెన్ పవర్ మార్చి1 :** కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాల నిర్వాహకులు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవసరమైన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర వాటిని అందజేసి పేద విద్యార్థులకు సౌకర్యం కల్పించాలంటూ అల్లినగరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రగతి జూనియర్ కళాశాల నిర్వాహకులు శనివారం అల్లీనగరం గ్రామంలోని హై స్కూల్ కు వెళ్లి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. అల్లీనగరం హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కొత్తపల్లి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి అధ్యాపకులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. తమ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని గుర్తించి వారికి ప్రోత్సాహకరంగా పరీక్షా సామాగ్రిని అందజేసిన ప్రగతి జూనియర్ కళాశాల నిర్వాహకులకు అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ,ఆ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి ,అధ్యాపకులు సునీల్, తదితర అధ్యాపకులు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, కోటేశ్వరరావు, చంద్రమోహన్, ప్రకాష్ రావు, శివరాం, గురువయ్య, సిబ్బంది ఫకీరయ్య ,అశ్వినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఈ టెక్నో స్కూల్లో సైన్స్ డే వేడుకలు

**– అబ్బుర పరిచిన విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 01 :** నగరంలోని మంగమూరు డొంకలో ఉన్న గాంధీ ఈ – టెక్నో స్కూల్లో సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథిగా గణిత ఉపాధ్యాయులు శివ ప్రసాద్ హాజరై సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మారుతున్న సమాజానికి అను గుణంగా విద్యార్థుల్లో మేధా శక్తి పెరగాలన్నారు. ఆ దిశగా విద్యార్థులకు నైపుణ్యతను అంది పుచ్చుకునేలా మా ఉపాధ్యాయ బృందం బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా విద్యా బోధన మా ప్రత్యేకత అన్నారు. విద్యార్థి దశ నుండే వారికి జ్ఞాపక శక్తి, మేధస్సును పెంచే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ ఇన్చార్జి ఉమ దేవి, ఉపాధ్యాయులు నరసింహారావు, రాజు, జోషి, వెంకటేష్, ఉపాధ్యాయురాళ్లు శైలజ, సుబ్బలక్ష్మి, నాగమణి, ప్రియాంక, శ్రావణి, భారతి, రమాదేవి, శ్వేత, శ్రీలత, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 01 :** తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ వై నాగరాజు తెలిపారు. అతని వద్ద నుంచి ఐదు లక్షల 50 రూపాయలు విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశ నిర్వహించారు. సిఐ తెలిపిన వివరాల మేరకు ధారా వారి తోట నందు గల దర్గా వద్ద నివాసం ఉండే మస్తాన్ బాబా ఇంట్లో శివరాత్రి రోజున చోరీ జరిగింది. మస్తాన్ బాబా బొమ్మలు వ్యాపారం చేసుకునేందుకు శివరాత్రి సందర్భంగా చిన్నగంజాం వెళ్లగా ఉదయం వారి అన్న కుమారుడు ఫోన్ చేసి చోరీ జరిగినట్లు తెలిపారు. దీనిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి శోధించగా భాగ్యనగర్ 10వ లైన్ కి చెందిన షేక్ కాజా చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసును ఒంగోలు డి.ఎస్.పి ఆర్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒన్ టౌన్ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ నాగరాజు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

# మండలంలో 90 శాతం పింఛన్ల పంపిణీ



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 1 :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.వరలక్ష్మి పాల్గొన్నారని ఎంపీడీఓ బి సుజాత తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 90 శాతం పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. మండలంలో 6093 మందికి వివిధ రకాల వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళా, వికలాంగుల పెన్షన్ లలో 5463 పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగింది అని, సాయంత్రము కూడా పోలం పనిలకి వెళ్లి వచ్చిన వారికి పెన్షన్ పంపినీ చేసి 97% పూర్తి చేయమని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు. మండలంలోని పొన్నలూరు పైరెడ్డిపాలేం, రాజ్నోపాడు కె.అగ్రహారం కోటపాడు భోగణంపాడు రావులకొల్లు గ్రామాలలో పర్యటించి సచివాలయాలను పర్యవేక్షించడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ డా పి సుజాత,కార్యదర్సులు రమణమ్మ నారాయణ సంధ్య శ్రీలేఖ శ్రీవాణి వెంకట ప్రసాద్ సచివాలయం సిబ్బంది కర్ణ కోటిరెడ్డి ఆయా గ్రామల సర్పంచ్లు, ఎంపిటిసి, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించాలి

**– బడ్జెట్లో 309 కోట్లు నిధులు కేటాయింపు – నిరసన వ్యక్తం చేసిన సిపిఐ మండల శాఖ**




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 1 :** రాష్ట్ర బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 309 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ చంద్రశేఖరపురం పట్టణంలోని కెనరా బ్యాంక్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ మాట్లాడుతూ 1994 సంవత్సరంలో వెలుగొండ ప్రాజెక్టు కు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేసి వెలిగొండ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని ఇప్పటికీ 31 సంవత్సరాలు గడిచిందని అన్నారు. తదుపరి 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండోసారి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు కానీ ఇప్పటికీ ప్రభుత్వాలు మారిన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపులు నామమాత్రంగా కేటాయిస్తున్నారని అన్నారు ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఇప్పటికి త్రాగునీరు సాగునీరు కొరకు ఈ ప్రాంత ప్రజల రైతులు కరువుతో ఆనేక ఇబ్బందులు పడుతూ జీవనోపాధి కోసం పట్నాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 4000 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రాజెక్టును ఇటీవల సందర్శించిన ప్రజా ప్రతినిధులు తెలిపారని అలాగే బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని తెలిపారు 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నిధులలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 309 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఈ ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి కావాలని అన్నారు ఈ బడ్జెట్ పశ్చిమ ప్రాంత ప్రజలను రైతులను నిరాశపరిచిందని అన్నారు ఈ విధముగా బడ్జెట్ కేటాయిస్తే వెలుగొండ ప్రాజెక్టు 15 సంవత్సరాలకు కూడా పూర్తి కాదని అన్నారు కావున బడ్జెట్ ను పునః సమీక్షించి రెండువేల కోట్లు బడ్జెట్ కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభిష్టాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం పై ప్రకాశం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు , ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో చర్చించి ఎడారిగా మారిన పశ్చిమ ప్రాంతాన్ని కరువు ప్రాంతంలో చేర్చి వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటయించి పశ్చిమ ప్రాంత ప్రకాశం ప్రజల అభిష్టాన్ని నెరవేర్చాలని తెలిపారు ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాయింట్ సెక్రెటరీ సవరం రమేష్, బందారు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు నల్లగట్ల నారాయణ, బి.వెంకటయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్ పెద్దయ్య, వి అంజయ్య, షేక్ నాయబ్ రసూల్, కేశవరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులారా.. విజయీభవ !!

**– జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 01 :** ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో శనివారం ప్రకాశం భవనము నుంచి జూమ్ మీటింగ్ నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరుపై ఆరా తీశారు. పలువురు విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి పదో తరగతి పరీక్షలు పాస్పోర్టు లాంటివని ఆమె వ్యాఖ్యానించారు. ఒత్తిడికి గురికాకుండా సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ దిశగా అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని జిల్లా యంత్రాంగం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే ఆల్ - ఇన్ - వన్ గైడ్లు ఇచ్చామని, టూటర్లను కూడా పెట్టామని అన్నారు. వీటిని ఉపయోగించుకుని హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, 90 శాతానికి పైగా మార్కులు సాధించాలని విద్యార్థులలో విశ్వాసం నింపారు. కేవలం పదవ తరగతితోనే చదువు ఆపొద్దని, కనీసం డిగ్రీ పూర్తి చేయాలని చెప్పారు. తనకు 18 ఏళ్లు నిండే వరకు పెళ్లి చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల తీర్మానం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పై మరింత శ్రద్ధ పెట్టాలని హాస్టల్ వార్డెన్లను ఆమె ఆదేశించారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి ఈ విద్య, ఆరోగ్య విషయాలలో జాగ్రత్త వహించాలని దిశా నిర్దేశం చేశారు. స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు. గతంలో సాధించిన ఉత్తీర్ణతను తెలుసుకున్నారు. ఉత్తీర్ణత పెంచేలా చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ఆకస్మికంగా హాస్టళ్లను తనిఖీ చేస్తానని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, పుల్లలచెరువు నుంచి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 1 :** మార్చి నెలలో జరగబోవు 10 వ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థిని విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని కొండపి నియోజకవర్గం టిడిపి మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పొన్నలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరావు అధ్యక్షతన శనివారం పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ మరియు ఫేర్ వెల్ నిర్వహించచారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి విద్యార్థి చదువు మీద దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే సమాజంలో గౌరవ ప్రతిష్టలు దక్కుతాయన్నారు.

తాను ఇదే పాఠశాలలో చదివి నేడు పాఠశాలలో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు తనకు అవకాశం కల్పించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతికతను ముందుకు తీసుకెళ్తూ విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి టెక్నాలజీని అందిపుచ్చుకొని రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తన తల్లి కీ.శే. నేలపాటి రామేశ్వరమ్మ జ్ఞాపకార్థం గత పది సంవత్సరాలుగా చేస్తున్నటువంటి అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరావు, పిడి చిరంజీవి తోపాటు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య విద్యార్థులకు ఎంతో ముఖ్యం : హెచ్ఎం శివరామకృష్ణ



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 1 :** మండలంలోని ముండ్లమూరి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో శనివారం పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శివరామ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభా కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీని వాసులు, ఆంధ్ర రత్న అవార్డు గ్రహీత కొండపి విశ్వేశ్వరరావు,విశ్రాంత ఉపాధ్యాయులు బొప్పరాజు పెద గురవయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి రోజుల్లో విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, పరీక్షా సమయంలో మంచి ఆహారాన్ని తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మంచి ఉత్తీర్ణత సాధిస్తే విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్య అతిథులు తెలిపారు. బొప్పరాజు పెద్ద గురవయ్య విద్యార్థులకు పరీక్ష అట్టలు, రవ్వా శ్రీనివాసులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, విశ్వేశ్వరరావు విద్యార్థులకు పెన్నులు అందజేశారు.

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలి

**(3వ పేజీ తరువాయి)** క్రితం ఈ ప్రాజెక్టును సందర్శించిన నీటిపారుదల శాఖ మంత్రి రెండు సంవత్సరాలలో ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారని, 3500 కోట్లు అవసరం బడ్జెట్లో 300 కోట్లు మాత్రమే కేటాయించడం రైతులను, ప్రజలను మోసం, దగా చేయడమే అన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగే ఈ ప్రాజెక్టును రాజకీయ పార్టీల నాయకులు ఓటు బ్యాంకుగా మలచు కుంటున్నారన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం ఎంతోకాలంగా అభివృద్ధికి నోచుకోలేదని వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి చెప్పిన విధంగా ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.3,500 కోట్లు అవసరమని ప్రతి సంవత్సరం కనీసం 1500 కోట్లు కేటాయిస్తే మంత్రి చెప్పిన మాటలకు విలువ ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టు విషయంలో పునరాలోచన చేసి బడ్జెట్ ను సవరించి 2 వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యస్ తిరుపతిరెడ్డి, గుర్రం లక్ష్మయ్య, బక్క జేసుత్నం, కొండలరావు, తిరుపతమ్మ, తిరుపతయ్య, వేల్పుల శ్రీను, బక్క ఏసురత్నం, కోనమ్మ, తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో పెన్షన్ పంపిణీ చేసిన ఎంపిడిఓ



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 1 :** కొనకనమిట్ల మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి ప్రతి ఒక్క గ్రామంలో ఫించన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఓ ఈశ్వరమ్మ తెలియచేశారు. మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఫించన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని డిజేబుల్డ్ వెల్ఫేర్ అర్చన,ఎంపిడిఓ ఈశ్వరమ్మ పరిశీలించి ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి ఒక్క లబ్దిదారుడికి నమస్కరించి ఫించన్లు పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. అనంతరం డిజేబుల్డ్ వెల్ఫేర్ అర్చన,ఎంపిడిఓ ఈశ్వరమ్మ చేతుల మీదుగా పలువురు లబ్దిదారులకు నమస్కరించి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,వెల్ఫేర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 1 :** చంద్రశేఖరపురం మండలంలోని అన్ని గ్రామాలలో మార్చి 1 నుండి మార్చి 30 వరకు 4 సంవత్సరాలు దాటిన ప్రతి గోజాతి మరియు గేదే జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఉచితముగా వేయబడును. కావున మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు తెలిపారు ఈరోజు సిఎస్పురం గ్రామంలో 95 గేదెలకు మరియు 10 ఆవులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సియస్ పురం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఆర్ రమేష్, మండల పశు వైద్యాధికారి షేక్ మున్నీర్ మరియు పశు వైద్య సిబ్బంది జి ఆదినారాయణ పాల్గొన్నారు.

**భేటీ బచావో-బేటి పడావో అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్**






**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 1 :** చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బేటి బచావో-బేటి పడావో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు లలో భాగంగా ఐ సిడిఎస్, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్ ఉన్నిషా అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్లు మాట్లాడుతూ ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అలాగే లింగ సమానత్వం లింగ వివక్షత నేరాలు గురించి, పిల్లల్ని రక్షించే చట్టం గురించి, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మగపిల్లలు ఆడపిల్లల్ని గౌరవించాలి. చిన్నతనం నుంచి మంచి విలువ నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడుల వారికి ఉండబడిన హక్కుల గురించి స్కూల్ పిల్లలకు వివరిస్తూ నేడు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటు వంటి లింగ సమానత్వం, లింగ వివక్షతకు, హింసలకు గురి కాకుండా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి పెంపొందించుకునే విధంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడంతో పాటు ఈ విధంగా మీరు సిద్ధం కావాలని అన్నారు. ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్కల నాటాలని కోరారు. అనంతరం కిషోర్ బాలికల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృందం, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.